కోస్గిలో నిర్వహించిన బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రైతు మహ ధర్నా కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే ఎస్ఆర్‌రెడ్డి తరలివెళ్తూ దామరగిద్ద మండలంలోని కండెన్‌పల్లి గ్రామంలోని శివాలయంలో నవగ్రహాల ప్రతిష్ఠాపన కార్యక్రమానికి ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నిర్వాహకులు మాజీ ఎమ్మెల్యేను సన్మానించారు. ఆయన వెంట నాయకులు భీంశప్ప, రాములుయాదవ్, అంజి ఉన్నారు.
దామరగిద్ద, ఫిబ్రవరి 10

చేపల విక్రయ వాహనాన్ని
సద్వినియోగం చేసుకోవాలి
● కలెక్టర్ విజయేందిర బోయి

సంచార చేపల విక్రయ వాహనాన్ని లబ్ధిదారుడికి అందజేస్తున్న కలెక్టర్

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 10 : ఇందిరా మహిళా శక్తి, సబ్సిడీపై స్త్రీనిధి బ్యాంక్ రుణం ద్వారా అందించిన సంచార చేపల విక్రయ వాహనాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ విజయేందిర బోయి సూచించారు. ఇందిరా మహిళా శక్తి పథకం కింద జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ, మత్స్య శాఖ ద్వారా ఐకేపీ 60 శాతం సబ్సిడీతో 40 శాతం స్త్రీనిధి రుణం ఎస్‌బీఐ బ్యాంక్ సంచార చేపల విక్రయ వాహనాన్ని కోయిల్‌కొండకు చెందిన కర్నె కవిత (భర్త శ్రీహరి)కు మంజూరు చేశారు. సోమవారం సంచార చేపల విక్రయ వాహనాన్ని లబ్ధిదారులు కర్నె కవిత కలెక్టర్ కార్యాలయానికి తీసుకురావడం జరిగింది. కలెక్టర్ కార్యాలయ ఆవరణలో వాహనం రిజిస్ట్రేషన్ పేపర్లు లబ్ధిదారులు కలెక్టర్ అందజేశారు. సబ్సిడీపై ఇచ్చిన ఈ సంచార చేపల విక్రయ కేంద్రం సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ అధికారిణి రాధ రోహిణి, ఎల్‌డీఎం భాస్కర్ పాల్గొన్నారు.

ప్రజావాణికి 134 దరఖాస్తులు

ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి 134 దరఖాస్తులు అందాయని కలెక్టర్ విజయేందిర బోయి తెలిపారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు శివేంద్రప్రతాప్, మోహన్‌రావులతో కలిసి ప్రజల నుంచి కలెక్టర్ దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో ప్రజల నుంచి స్వీకరించిన ఆర్జీలను సత్వరం పరిష్కరించాలని ఆదేశించారు. కార్యక్రమంలో డీఆర్‌వో కేవీవీ రవికుమార్, డీఆర్‌డీవో నర్సింహులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

భూ సర్వేను పూర్తి చేయాలి

ఐజీపీకి స్వాగతం పలుకుతున్న కలెక్టర్

నారాయణపేట, ఫిబ్రవరి 10 : నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకానికి సంబంధించి మొదటి దశ భూ సర్వేను శాంతి భద్రతల మధ్య పూర్తి చేయాలని మల్టీజోన్-2 ఐజీపీ సత్యనారాయణ అధికారులకు సూచించారు. సోమవారం జిల్లా కేంద్రానికి వచ్చిన ఆయన పంచాయతీరాజ్ అతిథి గృహంలో జోగళాంబ జోన్ 7 డీఐజీ ఎల్ఎస్ చౌహాన్, కలెక్టర్ సిక్తాపట్నాయక్, ఎస్పీ యోగేశ్‌గౌతమ్‌తో ఎత్తిపోతల పథకం భూ సర్వే గురించి చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎత్తిపోతల పథకం సర్వే ఎల్ఏఆర్ఆర్ యాక్ట్ 2013 ప్రకారం జరుగుతుందన్నారు. ల్యాండ్ సర్వే చేసే సమయంలో ఎవరైనా చట్ట విరుద్ధంగా ప్రేరేపించినట్లు రుజువైతే ఆ వ్యక్తులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. సర్వేలో అభ్యంతరాలుంటే నోటిఫికేషన్ 60 రోజుల లోపు ఆర్డీవోకు తమ అభ్యంతరాలు తెలపాలన్నారు. నియమనిబంధనల ప్రకారం జిల్లాలో కొనసాగుతున్న భూసర్వేను ఉద్దేశపూర్వకంగా ఎవరైనా అడ్డుకునే ప్రయత్నం చేస్తే చట్టపరంగా చర్యలు తీసుకోవాలని ఎస్పీ యోగేశ్‌గౌతమ్‌కు ఆదేశించారు.

రైతు దీక్షకు తరలిన బీఆర్ఎస్ నాయకులు

మహ్మదాబాద్ : రైతు మహాధర్నాకు తరలిన బీఆర్ఎస్ శ్రేణులు

మహ్మదాబాద్, ఫిబ్రవరి 10 : కోస్గిలో నిర్వహించిన బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రైతు మహా ధర్నా కార్యక్రమానికి ఉమ్మడి గండీడ్, మహ్మదాబాద్ మండలాల నుంచి బీఆర్ఎస్ శ్రేణులు బారీగా తరలివెళ్లారు. పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి పిలుపుతో స్థానిక కార్యకర్తలు కోస్గికి క్యూకట్టారు. మహ్మదాబాద్ నుంచి బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు భిక్షపతి ఆధ్వర్యంలో నంచర్ల, మొకర్లబాద్, మహ్మదాబాద్, వెంకట్‌రెడ్డిపల్లి, కంచన్‌పల్లి, గాధిర్యాల్, చౌదర్‌పల్లి, మంగంపేట్‌తండా తదితర గ్రామాల నుంచి ముఖ్యనాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు కార్యకర్తలు రైతు మహ ధర్నా కార్యక్రమంలో పాల్గొన్నారు. గండీడ్ మండలంలోని ఆయా గ్రామాల నుంచి బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పెంట్యానాయక్ ఆధ్వర్యంలో కోస్గికి బీఆర్ఎస్ శ్రేణులు తరలివెళ్లారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, పీఏసీసీఎస్ డైరెక్టర్ వెంకటయ్య, గోవర్ధన్‌రెడ్డి, శ్రీనివాస్, అశోక్‌రెడ్డి, బోయిని శ్రీనివాస్, రాజు, శ్రీనివాస్‌రెడ్డి, సాయికుమార్ పాల్గొన్నారు.

హన్వాడలో..

హన్వాడ, ఫిబ్రవరి 10 : రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ కోస్గిలో మాజీ మంత్రి కేటీఆర్ చేపట్టిన రైతు దీక్షకు సోమవారం మండలంలోని వివిధ గ్రామాల నుంచి బీఆర్ఎస్ నాయకులు తరలివేళ్లారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేసేవరకు బీఆర్ఎస్ పార్టీ ఉద్యమం కొనసాగిస్తామన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కరుణకర్‌గౌడ్, మాజీ జెడ్పీటీసీ నరేందర్, ప్రధాన కార్యదర్శి శివకుమార్, నాయకులు అనంతరెడ్డి, మోహన్, యాదయ్య, గంగాయ్య, కృష్ణయ్య, రవి పాల్గొన్నారు.

నవాబ్‌పేటలో..

నవాబ్‌పేట, ఫిబ్రవరి 10 : కోస్గి పట్టణంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సోమవారం చేపట్టిన మహాధర్నా కార్యక్రమానికి నవాబ్‌పేట మండలం నుంచి పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున కోస్గికి తరలివెళ్లారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాల నుంచి నాయకులు ప్రత్యేక వాహనాల్లో తరలివెళ్లి మహా ధర్నాలో పాల్గొన్నారు. తరలివెళ్లిన వారిలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు నర్సింహులు, మాజీ జెడ్పీటీసీ రవీందర్‌రెడ్డి, మాజీ ఎంపీపీలు శీనయ్య, అనంతయ్య, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ లక్ష్మయ్య, మాజీ కోఆప్షన్ సభ్యుడు తాహేర్, యువత మండలాధ్యక్షుడు శ్రీను, నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

హన్వాడ : మాజీ మంత్రి కేటీఆర్ దీక్షకు తరలిన బీఆర్ఎస్ నాయకులు

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ సిక్తాపట్నాయక్

వెనుకబడ్డ విద్యార్థులపై
ప్రత్యేక శ్రద్ధ చూపాలి
● కలెక్టర్ సిక్తాపట్నాయక్

నారాయణపేటటౌన్, ఫిబ్రవరి 10 : విద్యలో వెనుకబడ్డ విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరిచి ఉత్తమ ఫలితాలు సాధించేలా కృషి చేయాలని కలెక్టర్ సిక్తాపట్నాయక్ అన్నారు. సోమవారం పట్టణంలోని కలెక్టర్ కార్యాలయంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు, కేజీబీవీలు, మోడల్ స్కూల్ ప్రిన్సిపల్స్‌తో పదో తరగతి విద్యార్థుల ప్రగతిపై సమీక్ష నిర్వహించి మాట్లాడారు. 40శాతం కన్న తక్కువ మార్కులు వచ్చిన విద్యార్థులపై హెచ్‌ఎంలు అమలు పరుస్తున్న ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక గురించి అడిగి తెలుసుకున్నారు. గత పరీక్షల్లో వచ్చిన ప్రశ్నపత్రాలను విశ్లేషణ చేసి సీ, డీ గ్రేడ్ విద్యార్థులతో ప్రాక్టీసు చేయించాలన్నారు. గత ఏడాది కన్న ఉత్తీర్ణత శాతం పెంచేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.

నష్టం కలగకుండా చూడాలి..

కోస్గి పట్టణంలో రోడ్డు వెడల్పు పనులల్లో గృహ యజమానులకు నష్టం కలగకుండా చూడాలని కలెక్టర్ సిక్తాపట్నాయక్ అన్నారు. సోమవారం పట్టణంలోని కలెక్టర్ కార్యాలయంలో కోస్గిలోని రోడ్డు వెడల్పు పనులపై తాసీల్దార్, మున్సిపల్ అధికారులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఆయా కార్యక్రమాల్లో అదనపు కలెక్టర్ బేన్ షాలం, ఈఈ దేశ్యానాయక్, ట్రైనీ కలెక్టర్ గరిమనరుల, ఆర్డీవో రాంచందర్, డీఈవో గోవిందరాజులు పాల్గొన్నారు.

ఆర్జీలను పరిష్కరించాలి

ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యత ఇస్తూ ప్రజలు అందించే ఆర్జీలను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ సిక్తాపట్నాయక్ అధికారులను ఆదేశించారు. సోమవారం పట్టణంలోని కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణికి 20 ఫిర్యాదులు వచ్చాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్‌కు విన్నవిస్తూ ఆర్జీలు సమర్పించారు. కార్యక్రమంలో ఆర్డీవో రాంచందర్, ఏవో జయసుధ పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యేకు ఆహ్వాన పత్రిక

ఆహ్వాన పత్రిక అందజేస్తున్న అర్చకులు

మక్తల్, ఫిబ్రవరి 10: కృష్ణ మండలంలోని కున్సిలో ఈనెల 13నుంచి 15వరకు నిర్వహించే గ్రామదేవత జాతకు హాజరుకావాలని మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డికి సోమవారం బనదా ఎల్లమ్మ దేవి ఆలయ ప్రధాన అర్చకుడు ఆహ్వాన పత్రికను అందజేశారు. ఇందుకు మాజీ ఎమ్మెల్యే చిట్టెం సానుకూలంగా స్పందించి జాతరకు హాజరై అమ్మవారిని దర్శించుకుంటానని కమిటీ సభ్యులకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కున్సి గ్రామస్తులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలను నిర్మూలించాలి
● జిల్లా న్యాయాధికార సంస్థ జిల్లా కార్యదర్శి ఇందిరా

అడ్డాకులలో చట్టాలపై అవగాహన కల్పిస్తున్న ఇందిర

మూసాపేట(అడ్డాకుల), ఫిబ్రవరి 10 : పిల్లల జీవితాలను దృష్టిలో ఉంచుకొని బాల్యవివాహాలను నిర్మూలించాలని జిల్లా న్యాయ అధికార సంస్థ జిల్లా కార్యదర్శి ఇందిరా సూచించారు. మూసాపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో పాఠశాల విద్యార్థులకు, అడ్డాకుల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు వేర్వేరుగా చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అమ్మాయికి 18, అబ్బాయికి 21 సంవత్సరాలు నిండిన తర్వాతే వివాహాలు జరిపించాలని సూచించారు. మైనర్లకు వివాహాలు జరిపిస్తే శిక్ష అర్హులు అవుతారని చెప్పారు. అలాగే పురుషులతోపాటు మహిళాలకు సమాన హక్కులు ఉంటాయని వాటిపై వివరించారు. కార్యక్రమంలో తాసీల్దార్ రాజు, ఎంపీడీవో శ్రీనివాసులు, కళాశాల అధ్యాపకులు, అధికారులు పాల్గొన్నారు.

మహిళల భద్రతపై పోలీసుశాఖ ప్రత్యేక దృష్టి
● మహబూబ్‌నగర్ జిల్లా ఎస్పీ జానకి

బాధితుల నుంచి ఫిర్యాదులను స్వీకరిస్తున్న ఎస్పీ

జడ్చర్లటౌన్, ఫిబ్రవరి 10 : మహిళల భద్రతపై పోలీసుశాఖ ప్రత్యేక దృష్టి సారిస్తోందని మహబూబ్‌నగర్ జిల్లా ఎస్పీ జానకి అన్నారు. జడ్చర్ల రూరల్ పోలీసు స్టేషన్‌లో సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో ఎస్పీ జానకి పాల్గొని వివిధ సమస్యలపై వచ్చిన వారి నుంచి వినతిపత్రాలను స్వీకరించారు. ప్రధానంగా భూవివాదాలు, మహిళల భద్రత వంటి అంశాలపై వచ్చిన ఫిర్యాదులను ఆమె పరిశీలించి తక్షణమే విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని స్థానిక పోలీసు అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మహిళల భద్రతపై ప్రత్యేకంగా దృష్టిసారిస్తున్నామని, ఎవరైనా వేధింపులకు గురైతే బాధితులు డయల్ 100కు సమాచారం ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో జడ్చర్ల రూరల్ సీఐ నాగార్జునగౌడ్, పట్టణ సీఐ ఆదిరెడ్డి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

విజయవంతమైన
ఫిజికల్ సైన్స్ టాలెంట్ టెస్ట్

నారాయణపేటరూరల్, ఫిబ్రవరి 10 : పేట జిల్లా కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో సోమవారం ఫోరమ్ ఆఫ్ ఫిజికల్ సైన్స్ ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థులకు ఆన్‌లైన్ పద్ధతిలో నిర్వహించిన ఫిజికల్‌సైన్స్ టాలెంట్ పరీక్షలు విజయవంతమైనట్లు సైన్స్‌ఫోరం అధ్యక్షుడు బీజీ.కనకప్ప తెలిపారు. ఇందులో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు పేట డీఈవో గోవిందరాజులు బహుమతులతోపాటు మెరిట్ సర్టిఫికెట్లను అందజేశారు. జిల్లాలో మొత్తం 13 మండలాల నుంచి 39 మంది విద్యార్థులు పాల్గొన్నారు. 40 మార్కులకు నిర్వహించిన ఈ పరీక్షల్లో తానియా ఫాతిమా జెడ్పీహెచ్ఎస్ కోస్గి, రెండో బహుమతి నిహారిక జెడ్పీహెచ్ఎస్ కోస్గి, మూడో బహుమతులకు త్రిష, మేఘ, వాణిలు ఎంపికయ్యారు. కార్యక్రమంలో పేట ఎంఈవో బాలాజీ ట, జీహెచ్ఎం సత్యనారాయణసింగ్, సైన్స్ ఉపాధ్యాయులు, ఫోరం సహ అధ్యక్షుడు రాములు, ప్రధాన కార్యదర్శి మహేశ్, శ్రీనివాస్‌రెడ్డి, తిప్పన్న పాల్గొన్నారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
భారత ప్రభుత్వ రంగ సంస్థ

అస్సెట్ రికవరీ శాఖ
#249/3RT, 1వ అంతస్తు, ఎస్.ఆర్.నగర్ మెయిన్ రోడ్, హైదరాబాద్-500038

ఇ-వేలం అమ్మకం ప్రకటన
(సెక్యూరిటీ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 8(6) నిబంధన చూడండి)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) నిబంధనతో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన.

దిగువ తెలిపిన రుణగ్రహీత(లు) మరియు హామీదారు (లు) నుండి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు దిగువ తెలిపిన బకాయిలు రాబట్టుకొనుట కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టిన/ఛార్జ్ చేసిన, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (సెక్యూర్డ్ క్రెడిటార్) అధీకృత అధికారిచే లాంఛనప్రాయ/భౌతిక స్వాధీనం చేసుకోబడిన దిగువ వివరించిన స్థిరాస్తి **"ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా", "ఏది ఉంటే అది"** మరియు **"అక్కడ ఏమున్నదో అదే"** ప్రాతిపదికన దిగువ తెలిపిన తేదీన విక్రయించబడుతుందని సాధారణ ప్రజలకూ మరియు ముఖ్యంగా రుణగ్రహీత(లు) మరియు హామీదార(లు)కు ఇందుమూలముగా తెలియజేయడమైనది. రిజర్వు ధర, బయానా దిగువ తెలియజేయబడినవి:

1 **రుణగ్రహీత-కమ్-తనఖాదారు పేరు మరియు చిరునామా:** 1) **M/s A-1 కోల్డ్ స్టోరేజ్ ప్రైవేట్ లిమిటెడ్**, F.No. G-1, 6-3-1104, ప్రియా సర్వాస్ అపార్ట్‌మెంట్స్, రాజ్‌భవన్ రోడ్, సోమాజిగూడ, హైదరాబాద్-500082, తెలంగాణ. 2) **శ్రీమతి బొల్లు హైమావతి, డైరెక్టర్ భర్త శ్రీ బి. శ్రీనివాస రావు**, G-3, వశిష్ఠ అపార్ట్‌మెంట్స్, కొత్తపేట్, చీరాల, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్-523155. 3) **శ్రీ మధనాచారి కంచరి, డైరెక్టర్, తండ్రి మోనాచారి కంచరి**, 32 సంవత్సరాలు, 2-28, నంచెర్ల, గండీడ్, రంగారెడ్డి-509337, తెలంగాణ. 4) **శ్రీమతి దుమ్మారు వరిజ, డైరెక్టర్, భర్త శ్రీ డి. సుబ్బారామిరెడ్డి**, ఇ.నం. 36, సంతోష్ నగర్, మెహిదీపట్నం, హైదరాబాద్-500028. **హామీదారు/తనఖాదారు:** 5) **శ్రీ కొలను శ్రీనివాస్ రెడ్డి, తండ్రి శ్రీ తులసిరెడ్డి (లేట్)**, ఇ.నం. 1-2-47/4 & 5, నిజాంపేట్ రోడ్, నిజాంపేట్ గ్రామం, కుత్బుల్లాపూర్ మండలం, ఆర్.ఆర్.జిల్లా, హైదరాబాద్-500090. 6) **శ్రీ బొల్లబోయిన శేఖర్, తండ్రి శ్రీ బి. ముత్యాలు**, ఇ.నం. 3-83/1/A/2/1, గోకుల్ నివాస్ అపార్ట్‌మెంట్, నిజాంపేట్, కూకట్‌పల్లి, హైదరాబాద్-500090.
స్థిర సెక్యూర్డ్ ఆస్తిని విక్రయించుట ద్వారా రాబట్టుకోవలసిన సెక్యూర్డ్ రుణం: **31-12-2024** నాటికి **రూ. 8,99,83,860.81పై.** మరియు తదుపరి వడ్డీ, వ్యయాలు మరియు ఖర్చులు.
విక్రయించబడు స్థిర సెక్యూర్డ్ ఆస్తుల వివరణ
ఆస్తి నం.1: తెలంగాణ రాష్ట్రం, మహబూబ్‌నగర్ జిల్లా, జడ్చర్ల గ్రామం & గ్రామ పంచాయతీ వద్దగల ఎ.1.04 గుంటలు (ఎ.5.37 గుంటల మొత్తంలో) విస్తీర్ణం, సర్వే నం. 453/Aలో భూమి యావత్తూ మరియు **సరిహద్దులు:** ఉత్తరం: ఉద్దండపూర్ రోడ్ మరియు నందిని గ్రీన్ హౌస్ ఫార్మ్స్ ప్రైవేట్ లిమిటెడ్, దక్షిణం: శాంతయ్య భూమి, తూర్పు: ఖదీర్ భూమి, పడమర: భూ యజమానుల మిగిలిన భూమి మరియు నందిని గ్రీన్ హౌస్ ఫార్మ్స్ ప్రైవేట్ లిమిటెడ్.
రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నం. 13432/2015, తేదీ: 09-11-2025 @ SRO మహబూబ్‌నగర్
GPS కో-ఆర్డినేట్స్ : 17.438863, 78.58225
రిజర్వు ధర: రూ. 1,60,00,000/- బయానా: రూ. 16,00,000/- బిడ్ పెంపుదల: రూ. 1,60,000/-
తేదీ: 06-02-2025 **తదుపరి వివరాలకు సంప్రదించండి : 9000047286**

2 **రుణగ్రహీత/తనఖాదారు పేరు మరియు చిరునామా:** 1) **M/s నందిని గ్రీన్ హౌస్ ఫార్మ్స్ ప్రైవేట్ లిమిటెడ్**, ప్లాట్ నం. 14, ఫేజ్-III, మధురానగర్, ప్రగతినగర్, కూకట్‌పల్లి, హైదరాబాద్-72. **రుణగ్రహీత:** 2) **శ్రీమతి ప్రభావతి**, ఇ.నం. 2-62/F14, లక్ష్మీసాయి ఎన్‌క్లేవ్, మధురానగర్ కాలనీ, నిజాంపేట్ గ్రామం, హైదరాబాద్-500072. 3) **శ్రీ బత్తిని వెంకటేశ్వర్లు**, ఇ.నం. 2-62/F14, లక్ష్మీసాయి ఎన్‌క్లేవ్, మధురానగర్ కాలనీ, నిజాంపేట్ గ్రామం, హైదరాబాద్-500072. **హామీదారు:** 4) **శ్రీ ఎస్. శంకర్ రెడ్డి, తండ్రి ఎస్. ఎల్లారెడ్డి**, ఇ.నం. 1-2-33/28/A, ప్లాట్ నం. 46, ప్రశాంత్‌నగర్, నిజాంపేట్, హైదరాబాద్-500072.
స్థిర సెక్యూర్డ్ ఆస్తిని విక్రయించుట ద్వారా రాబట్టుకోవలసిన సెక్యూర్డ్ రుణం: **31-12-2024** నాటికి **రూ. 6,54,41,609.07పై.** మరియు తదుపరి వడ్డీ, వ్యయాలు మరియు ఖర్చులు.
విక్రయించబడు స్థిర సెక్యూర్డ్ ఆస్తుల వివరణ
ఆస్తి నం.1: తెలంగాణ-509301, మహబూబ్‌నగర్ జిల్లా, జడ్చర్ల గ్రామం & మండలం, ఉద్దండపూర్ రోడ్ వద్దగల 19587.65 చ.అడుగుల మొత్తం విస్తీర్ణంతో స్టోరేజ్ హాస్‌తో కోల్డ్ స్టోరేజ్ బిల్డింగ్ మరియు ఎ.1.02 గుంటలు లేదా 1.625 ఎకరాల విస్తీర్ణం, సర్వే నం. 453/Aలో భూమి యావత్తూ. **సరిహద్దులు: గత వాల్యూయేషన్ ప్రకారం సరిహద్దులు:** ఉత్తరం: రోడ్డు & భూ యజమానుల మిగిలిన భూమి, దక్షిణం: A-1 కోల్డ్ స్టోరేజ్ ప్రైవేట్ లిమిటెడ్, తూర్పు: A-1 కోల్డ్ స్టోరేజ్ ప్రైవేట్ లిమిటెడ్, పడమర: భూ యజమానుల మిగిలిన భూమి. **వాస్తవాల ప్రకారం:** ఉత్తరం: రోడ్డు, దక్షిణం: పాక్షికంగా నిర్మించిన కోల్డ్ స్టోరేజ్, తూర్పు: పొరుగువారి ఖాళీ భూమి, పడమర: పొరుగువారి ఖాళీ భూమి.
రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నం. 13433/2015, తేదీ: 19-11-2015 @ SRO మహబూబ్‌నగర్ (1413)
GPS కో-ఆర్డినేట్స్ : 16.783091, 78.129317
రిజర్వు ధర: రూ. 1,97,00,000/- బయానా: రూ.19,70,000/- బిడ్ పెంపుదల: రూ.1,97,000/-
తేదీ: 06-02-2025 **తదుపరి వివరాలకు సంప్రదించండి : 9000047286**

ఇ-వేలం తేదీ మరియు సమయం: 28-02-2025న మ॥ 12.00 గం. నుండి సా॥ 5.00 గం. మధ్య
(10 నిమిషాల అవలిమిత ఆటో ఎక్స్‌టెన్షన్స్‌తో). ఇ-వేలం వెబ్‌సైట్ : https://baanknet.com

బయానా డాఖలు కొరకు ఆఖరి తేదీ ఇ-వేలం సమయం ముగింపులోగా బయానాను డిపాజిట్ చేయవలెను మరియు ఆస్తి ఐడీతో బయానా మొత్తాన్ని మ్యాప్/లింక్ చేయవలెను. ఏదేని సాంకేతిక సమస్యలను నివారించుటకు ముందుగానే ఆస్తి ఐడీతో బయానా మొత్తాన్ని మ్యాప్/లింక్ చేయవలెను.

మొబైల్ నం. మరియు చెల్లుబాటుగు ఇ-మెయిల్ ఐడి ఉపయోగించి **https://baanknet.com**లో రిజిస్టర్ అవ్వండి. రిజిస్ట్రేషన్ మరియు లాగిన్ మరియు బిడింగ్ రూల్స్ కొరకు **https://baanknet.com** యొక్క హోం పేజ్‌లో ఏర్పాటు చేసిన బ్యాయర్ మ్యానువల్ లింక్‌ను దర్శించండి. విచారణల కొరకు సంప్రదించండి: 8291220220 ఇ-మెయిల్ ఐడి **support.baanknet@psballiance.com.** ఇ-వేలం అమ్మకం ప్రొసీడింగ్స్‌లో పాల్గొనుటకు మరియు వారి బిడ్డను దాఖలు చేసే ముందు వేలం అమ్మకం యొక్క సవివరమైన నియమనిబంధనల కొరకు టెండరుదార్లు వెబ్‌సైట్ **https://www.unionbankofindia.co.in/auction-property/view-auction-property.aspx** మరియు **www.unionbankofindia.co.in**ను చూడవలసిందిగా బిడ్డరకు సూచించడమైనది. గెలుపొందిన బిడ్డరు ఇ-బిడ్డింగ్ ప్రక్రియ ముగిసిన తరువాత ఇ-మెయిల్ ద్వారా తెలియజేయబడును. ఆసక్తిగల బిడ్డరు సంప్రదించగలరు: అధీకృత అధికారి, 249/3**RT,** 1వ అంతస్తు మెయిన్ రోడ్డు, ఎస్.ఆర్.నగర్, హైదరాబాద్-500038, తెలంగాణ. మొబైల్ నం. 7702398606.
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్8(6)/ రూల్ 9(1) క్రింద చట్టబద్ధ 15 రోజుల అమ్మకం ప్రకటన
పైన తెలిపిన తేదీన ఇ-వేలం అమ్మకం నిర్వహించుట గురించి సదరు రుణం యొక్క రుణగ్రహీత/లు మరియు హామీదారు/లకు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)/రూల్ 9(1) క్రింద నోటీసుగా కూడా దీనిని పరిగణించవలెను.
అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా,
ప్రదేశం: హైదరాబాద్ **అస్సెట్ రికవరీ శాఖ.**

కల్యాణలక్ష్మి
చెక్కులు పంపిణీ

మరికల్, ఫిబ్రవరి 10 : మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు మంజూరైన కల్యాణలక్ష్మి చెక్కులను మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి పంపిణీ చేశారు. సోమవారం మండలంలోని కన్మనూర్ గ్రామంలోని రైతు వేదిక వద్ద కన్మనూర్, జిన్నారం, ఏక్లాస్‌పూర్, చిత్తనూర్, గాజులయ్యతండా గ్రామాలకు చెందిన 35 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం కన్మనూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఎమ్మెల్యే ఆకస్మికంగా తనిఖీ చేసి పలు రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో తాసీల్దార్ అనీల్‌కుమార్, డిప్యూటీ తాసీల్దార్ సుధాకార్‌రెడ్డి పాల్గొన్నారు.

ఫిర్యాదులను
పరిష్కరించాలి

నారాయణపేట, ఫిబ్రవరి 10 : ప్రజావాణిలో బాధితులు అందించిన ఫిర్యాదులను చట్టప్రకారం పరిశీలించి పరిష్కరించాలని ఎస్పీ యోగేశ్‌గౌతమ్ పోలీసు అధికారులకు సూచించారు. సోమవారం పట్టణంలోని ఎస్పీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణికి 4 ఫిర్యాదులు వచ్చాయి. బాధితుల ఫిర్యాదులు పెండింగ్‌లో ఉంచకుండా వెంటనే పరిష్కరించాలని సంబంధిత సీఐలు, ఎస్సైలకు ఫోన్‌లో ఎస్పీ ఆదేశించారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో ముదిరాజులు సత్తాచాటాలి

కార్యక్రమంలో పాల్గొన్న ముదిరాజ్ సంఘం నాయకులు

మహబూబ్‌నగర్‌అర్బన్, ఫిబ్రవరి 10 : రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ముదిరాజులు సత్తాచాటాలని తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పెద్ద విజయ్‌కుమార్ అన్నారు. తెలంగాణ ముదిరాజ్ రాష్ట్ర మహాసభ అధ్యక్షుడు బండ ప్రకాశ్ పిలుపు మేరకు గ్రామ గ్రామాన ముదిరాజ్ జండా కార్యక్రమంలో భాగంగా సోమవారం జిల్లాలోని తెలుగు గూడెంలో ముద